TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 66 | ఆదివారం 05 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# ప్రజల ప్రేమే నా బలం..

- తరగని మధుర జ్ఞాపకం..ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం'
- ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం
- 'నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో
- ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ
- అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాలో
- 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. రెండు దశాబ్దాల తన రాజకీయ, ప్రజా జీవిత ప్రయాణాన్ని స్మరించుకుంటూ ప్రజల ప్రేమ, ఆదరణ తనకు అపారమైన బలాన్నిచ్చాయని కొనియాడారు. 'లక్షల అక్షరాలతో రాసినా.. కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం' అని వ్యాఖ్యానించారు.



2 లో..










2

## 'రూ.2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950కే ఇచ్చాం' : ప్రధాని మోదీ

రాజస్థాన్‌లో జరిగిన ఒక భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అంతర్జాతీయంగా తీవ్ర ఇంధన సంక్షోభం ఉన్నప్పటికీ.. నిరంతరాయంగా ఇంధన సరఫరాను కొనసాగిస్తూ, దేశ ప్రయోజనాలను కాపాడామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఎదురైన చమురు సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఇలా అన్నారు: "ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్ ధరలు 40 శాతం వరకు పెరిగాయి. అయినప్పటికీ భారత్‌పై ఆ ప్రభావం పడకుండా చూశాం. దేశంలో పెట్రోల్ కొరత రాకుండా అడ్డుకున్నాం. ఇంధన కొరతపై కొన్ని శక్తులు పుకార్లు లేపినప్పటికీ అవి ఫలించలేదు.



## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీల ఖరారు.. జులై 20 నుంచి మొదలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు కొనసాగనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

## ఐదో విడత రైతు భరోసా నిధులు విడుదల..

2

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఐదో విడత నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 6 ఎకరాల వరకు సాగుభూమి ఉన్న 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.545.41 కోట్లను జమ చేసింది. ఇప్పటి వరకు రైతు భరోసా పథకం కింద మొత్తం 67.45 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,135.78 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.






2

## హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్

## నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణకు గౌరవం



2

తెలంగాణ పర్యాటక సంస్కరణలను నీతి ఆయోగ్ ప్రశంసించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ విధానాలు ఉన్నా యని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రానికి ప్రశంసలు వచ్చాయని చెప్పుకొచ్చారు.

2



## ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. కనీస మద్దతు ధర పెంపు



2

## కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్.. (టీఆర్ఎస్) పేరు మార్చాలని ఆదేశాలు

## మమతకు మరో షాక్.. రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు.

2



## అప్పులపై మంత్రుల దుష్ప్రచారం

**హైదరాబాద్:**

బిఆర్ఎస్ ప్రభు త్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు డు ప్రచారం చేస్తోందని పేర్కొంటూ మాజీ మం త్రి, బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రా వు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అ ప్పుల గురించి వివరిస్తూ మంత్రి జూ పల్లి కృష్ణారావుకు హరీష్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్‌బిఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు



పంపినట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల గురించి ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యు లు పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులపై కాంగ్రెస్ చేస్తున్న ప్ర చారం పూర్తిగా అవాస్తవమని ఆధారాలతో సహా ఎన్నిసార్లు వివరించినా వారి తీరు మారక పోవ డం శోచనీయం అని లేఖలో పేర్కొన్నారు. తాను అసెంబ్లీలో తెలిపానని గుర్తు చేశారు.

# ‘రూ.2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950కే ఇచ్చాం’ : ప్రధాని మోదీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాజస్థాన్‌లో జరిగిన ఒక భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. అంతర్జాతీయంగా తీవ్ర ఇంధన సంక్షోభం ఉన్నప్పటికీ.. నిరంతరాయంగా ఇంధన సరఫరాను కొనసాగిస్తూ, దేశ ప్రయోజనాలను కాపాడామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఎదురైన చమురు సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఇలా అన్నారు: “ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్ ధరలు 40 శాతం వరకు పెరిగాయి. అయినప్పటికీ భారత్‌పై ఆ ప్రభావం పడకుండా చూశాం. దేశంలో పెట్రోల్ కొరత రాకుండా అడ్డుకున్నాం. ఇంధన కొరతపై కొన్ని శక్తులు పుకార్లు లేపినప్పటికీ అవి ఫలించలేదు. దేశంలో డీజిల్, పెట్రోల్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాలేదు. సంక్షోభ సమయాల్లో మా దౌత్య నీతి అద్భుతంగా పనిచేసింది” అని ఆయన అన్నారు. ప్రపంచ ఇంధన మార్కెట్‌లో భారతదేశ పాత్రను హైలైట్ చేస్తూ, దేశీయ అవసరాలను కాపాడుకుంటూనే, రిఫైన్డ్ ఇంధనాన్ని ఎగుమతి చేయగలిగామని చెప్పారు. “మేము 40 కంటే ఎక్కువ దేశాల నుండి ఇంధనాన్ని సేకరించాం. మాకు దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమని ప్రపంచానికి చాటిచెప్పాం” అని ప్రధాని పునరుద్ఘాటించారు.

**రూ. 2000 దాటాల్సిన ఎల్పీజీ సిలిండర్ రూ. 950 కే ఇచ్చాం**

దేశీయంగా ఎల్పీజీ (వంటగ్యాస్) సరఫరా గురించి ప్రధాని మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నప్పటికీ భారత్‌లో వంటగ్యాస్ కొరత లేకుండా చూశామన్నారు. “అంతర్జాతీయ ధరల ప్రకారం చూస్తే దేశంలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ. 2,000 దాటాల్సింది. కానీ, మేము వినియోగదారులపై భారం పడకుండా కేవలం రూ. 950 లకే సిలిండర్ అందించాం. అలాగే ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలోని పేద ప్రజలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించాం” అని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తుచేశారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీల ఖరారు.. జులై 20 నుంచి మొదలు..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు కొనసాగనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సిఫారసుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపిన అనంతరం ఉభయ సభల సమావేశాల షెడ్యూల్‌ను రిజిజు ప్రకటించారు. ఈ సమావేశాల్లో దేశ ప్రాధాన్య అంశాలపై విస్తృత చర్చలు, చట్టాలపై పరిశీలన, కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ‘జాతీయ ప్రయోజన సంబంధిత అంశాలపై అర్థవంతమైన చర్చలు, సంప్రదింపులు జరగాలి’ అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. కనీస మద్దతు ధర పెంపు


ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13న ధరను కేజీకి రూ.16.50కు పెంచింది. జూన్ 20న కిలో ఉల్లిపాయల ధరను రూ.18.75కు పెంచింది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, 2025-26లో ఉల్లిపాయల ఉత్పత్తి 307.33 లక్షల టన్నులకు చేరుకుంటుందది. 2024-25 మధ్య కాలంలో 307.67 లక్షల టన్నుల ఉల్లిపాయల సేకరణ జరిగింది.

# ఐదో విడత రైతు భరోసా నిధులు విడుదల..

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఐదో విడత నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 6 ఎకరాల వరకు సాగుభూమి ఉన్న 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.545.41 కోట్లను జమ చేసింది. ఇప్పటి వరకు రైతు భరోసా పథకం కింద మొత్తం 67.45 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,135.78 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. అర్హులైన ప్రతి రైతుకు దశలవారీగా రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రైతులకు సాగు



పెట్టుబడి భారాన్ని తగ్గించి, వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. మిగిలిన అర్హులైన రైతులకు కూడా త్వరలోనే తదుపరి విడత నిధులను విడుదల చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ప్రజల ప్రేమే నా బలం..

**తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం’**

**ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం**

**‘నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో**

**ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ**


**అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాల్లో**

**20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. రెండు దశాబ్దాల తన రాజకీయ, ప్రజా జీవిత ప్రయాణాన్ని స్మరించుకుంటూ ప్రజల ప్రేమ, ఆదరణ తనకు అపారమైన బలాన్నిచ్చాయని కొనియాడారు. ‘లక్షల అక్షరాలతో రాసినా.. కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం’ అని వ్యాఖ్యానించారు.







**ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం**

‘నాడు మిడ్జిల్‌లో రేవంత్‌రెడ్డిగా మొదలై.. నేడు మీ అందరి గుండెల్లో రేవంతన్నగా నిలిచే వరకు సాగిన ఈ అద్భుత ప్రయాణం నా జీవితంలో ప్రత్యేక అధ్యాయం. ఈ 20 ఏళ్లలో ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో, ప్రజల కోసం నేను చేసిన ప్రతి పోరాటంలో నాతో నిలిచిన, నాతో నడిచిన ప్రతి ఆత్మీయుడికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రాజకీయ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఆర్తితో, మీ అందరి ఆశీర్వాద బలంతో భవిష్యత్తులో తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా.. అన్నింటికీ మించి రేవంతన్నగా... మీ హృదయాల్లో నా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని మాట ఇస్తున్నాను’ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణకు గౌరవం: మంత్రి జూపల్లి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ పర్యాటక సంస్కరణలను నీతి ఆయోగ్ ప్రశంసించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ విధానాలు ఉన్నాయని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రానికి ప్రశంసలు వచ్చాయని చెప్పుకొచ్చారు. హోటల్ నిర్మాణ నిబంధనల సరళీకరణకు గుర్తింపు వచ్చిందని వెల్లడించారు. సింగిల్ విండో, ఎంపు పెట్టుబడులకు ఊతమిస్తున్నాయని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025--30కు విశేష స్పందన వచ్చిందని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులకు మార్గం సుగమమైందని వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నీతి ఆయోగ్ ప్రశంసలు రాష్ట్రానికి గౌరవమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

క్షణాల్లో కండరాలు పెంచుకోవాలనే యువత ఆకాంక్షను ఆసరాగా చేసుకుని అక్రమంగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, ముషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.6.50 లక్షల విలువైన 770కి పైగా స్టెరాయిడ్స్ వయల్స్, యాంపూల్స్, ఇంజెక్షన్లతో పాటు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ‘డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే జిమ్ ట్రైనర్లు స్టెరాయిడ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తెప్పించి యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఆన్‌లైన్ జిమ్ ట్రైనర్ బట్టే శివ, మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్‌తో పాటు మరో నలుగురు సబ్-సెల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ‘మెడ్‌హౌస్ ఫార్మా’, పంజాబ్‌కు చెందిన ‘షిప్ రాకెట్’ వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముదిద్ చౌహాన్, పంజాబ్‌కు చెందిన రాజన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నారని’ తెలిపారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే కొంతమంది యువకులు కృత్రిమ మేధస్సు (గూ×) సాయంతో నకిలీ వైద్యుల ప్రిస్క్రిప్షన్లు రూపొందించి మెడికల్ షాపుల నుంచి కూడా స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో బయటపడిందని తెలిపారు. జిమ్ యజమానులు, ట్రైనర్లు, సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, నగరంలోని జిమ్‌లలో ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వైభవ్ గైక్వాడ్ స్పష్టం చేశారు.




# కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్.. (టీఆర్ఎస్) పేరు మార్చాలని ఆదేశాలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కల్వకుంట్ల కవిత స్థాపించిన ‘తెలంగాణ రక్షణ సేన’ (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు.

# మమతకు మరో షాక్.. రాజీనామా చేసిన పార్టీ ప్రెసిడెంట్ చంద్రిమా భట్టాచార్య

కోల్‌కతా,

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీకి చెందిన కీలక నేతలు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేశారు. మరి కొందరు రెబల్స్‌గా మారి పార్టీని సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో మమతకు ఊహించని షాక్ తగిలింది. సీనియర్ నేత చంద్రిమా భట్టాచార్య టీఎంసీ పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ పదవికి శనివారం రాజీనామా చేశారు. అంతేకాదు.. పార్టీలో తనకు కేటాయించిన అన్ని పదవులకు కూడా ఆమె రాజీనామా చేశారు.

**నెల రోజుల్లోనే రాజీనామా..**

2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే చంద్రిమా భట్టాచార్యను జూన్ మొదటి వారంలో రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించారు. పదవిలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ఆమె తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**ముదిరిన ఆధిపత్య పోరు**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకుంది. తమదే అసలైన టీఎంసీ అని ప్రకటిస్తూ ఓ సమావేశం కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రితబ్రతతో పాటు ఫిర్హాద్ హకీమ్, జావేద్ ఖాన్, సందీపన్ సాహా, అఖ్రూజమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్‌పై కేంద్రం సీరియస్

న్యూఢిల్లీ:

వాట్సాప్ యూజర్ నేమ్ వివాదంతో సతమతమవుతున్న మెటా సంస్థకు కేంద్రం మరోసారి షాక్ ఇచ్చింది. బాలల లైంగిక వేధింపుల విషయాలను, అశ్లీల కంటెంట్‌ను ప్రోత్సహించే విధంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికపై వస్తున్న కొన్ని ప్రకటనలపై కేంద్ర ఐటి, సమాచార సాంకేతిక శాఖమంత్రి అశ్విని వైష్ణవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్లీల కంటెంట్‌పై తగిన వివరణ ఇచ్చేందుకు గాను మెటా సంస్థకు వెంటనే సమన్లు జారీ చేయాలని ఆయన తన మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఒక్క వారంలోనే మెటా సంస్థపై చర్యలు తీసుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు గత బుధవారం రోజున వాట్సాప్ సంస్థ తీసుకురావాలని యోచిస్తున్న సరికొత్త యూజర్‌నేమ్ ఫీచర్‌పై కూడా కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తూ నోటీసులు పంపింది. ఈ కొత్త సాంకేతిక మార్పు వల్ల దేశంలో ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ప్రముఖుల పేర్లతో మోసాలు భారీగా పెరుగుతాయని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.

లక్ష్మణ్ దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో చేసుకోవాలని నుండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఆ దేవుడు దీవించాలని మీ లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత అలాగే ఖమ్మం జిల్లా తరఫున పెళ్లిరోజు శుభాకాంక్షలు




# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

### ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వల్లేటి లక్ష్మణ్ మాదిగ




ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాలు మేరకు ఈనెల జూలై ఏడో తారీఖున మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో మండలాలలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సూర్యాపేట ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిన నాటి నుండి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలలో ఉన్న రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు వారిని స్మరించుకుంటూ ఆవిర్భ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. 32 సంవత్సరాలు మాదిగల హక్కులకై పోరాటం చేసిన ఉద్యమం మాదిగ దండోరా జనాభా నిష్పత్తి ప్రకారం మా వాటా మాకు కావాలని రిజర్వేషన్ కోసం సుదీర్ఘ పోరాటం చేసినది ఎమ్మార్పీఎస్ ఉద్యమం. 32 సంవత్సరాల ఉద్యమ కాలంలో అనేకమంది త్యాగాల ఫలితమే ఈ రిజర్వేషన్ ఫలాలు అనిపేర్కొనడం జరిగింది మాదిగలు మాదిగ ఉపకులాలు ఉద్యోగస్తులు యువకులు మహిళలు అందరూ భాగస్వాములైనారు.

# బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్, ప్రవీణ్ కుమార్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి, పసలేనివి.




ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రతిపక్షం, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడుతోంది.
ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.
రోజురోజుకూ బీఆర్ఎస్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోంది. ప్రజల విశ్వాసం దూరమవుతోంది.
రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన తీర్పు ఇవ్వనున్నారు. బీఆర్ఎస్‌కు దయనీయమైన ఫలితాలు తప్పవు.
? కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుంది... ప్రజలే మా బలం!
-- హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ

# కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నల్లగొండలో ఘన నివాళి

**నల్లగొండ, జులై 4 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నల్లగొండలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలుకుట్ల చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేకసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజారంజక పాలన అందించారని ప్రశంసించారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేపాల భద్రాద్రి రాములు, నల్లగొండ శ్రీనివాస్, వనమా మనోహర్, సోమచంద్రశేఖర్ తదితరులు పాల్గొని రోశయ్య సేవలను స్మరించారు.



# ప్రభుత్వ విద్యార్థులే రేపటి గ్లోబల్ విజేతలు: కలెక్టర్ బి. చంద్రశేఖర్

### చేరికల పెంపు నుంచి పోటీ పరీక్షల వరకు ప్రత్యేక కార్యాచరణ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అధికారులకు కీలక ఆదేశాలు

**నల్లగొండ, జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి, ప్రపంచ స్థాయిలో పోటీపడే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి అధికారి, ఉపాధ్యాయుడు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచడంతో పాటు ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య తగ్గకుండా అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరదలచిన ప్రతి విద్యార్థికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే ప్రవేశం కల్పించాలని సూచించారు. చేరికల విషయంలో నిర్లక్ష్యం లేదా ఆటంకాలు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారుల వివరాలను సేకరించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా చేర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఆధార్ కార్డులు, జనన ధ్రువపత్రాలు, నివాస, కుల ధ్రువపత్రాల జారీ కోసం తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశాల ద్వారా ఆధార్ నమోదు, ఇతర ధ్రువపత్రాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) నమోదు ప్రక్రియను ఉపాధ్యాయులు అత్యంత బాధ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు, యూనిఫాంల పంపిణీతో పాటు సంబంధిత అన్ని ప్రక్రియలను వంద శాతం పూర్తి చేయాలని చెప్పారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు అనంతరం విద్యార్థులను పాఠశాల వెలుపలికి పంపకుండా వారి భద్రతపై ఉపాధ్యాయులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చూడాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం 25 మంది విద్యార్థులు ఉండేలా చేరికలు పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రీ-ప్రైమరీ పాఠశాలలో నమోదు సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు చురుకుగా పనిచేయాలని సూచించారు. చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే నాణ్యమైన విద్య అందించి వారి ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించాలని అన్నారు. ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రత్యేకతలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. గుడ్లు, బియ్యం, రాగిజావ తదితర పోషకాహారం నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వంట సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, మాట్లాడడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా సర్వే ఆధారంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో విద్యార్థులు సమర్థంగా చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ఒలింపియాడ్లు, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి విజయాలు సాధించేలా శిక్షణ అందించాలని ఆదేశించారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన నిధుల విషయంలో అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడి విజయాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్





క్రమం తప్పకుండా అందేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. వంటశాలలు, భోజన పాత్రలు, కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# నీలోఫర్‌లో పసికందును వదిలేసిన తల్లిదండ్రులు

హైదరాబాద్,
అనారోగ్యంతో బాధపడుతున్న రోజుల పసికందును తల్లిదండ్రులు నిర్దయగా వదిలేసి వెళ్లిపోయారు. ఈ దారుణ ఘటన నగరంలోని నాంపల్లి నీలోఫర్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఒడిశాకు చెందిన దంపతులు తమ ఆరు రోజుల మగ శిశువును ఆస్పత్రిలో చేర్చారు. శిశువు శ్వాసకోస సమస్యతో బాధపడుతున్నాడు. ఏప్రిల్ 25న శిశువును నీలోఫర్‌లో చేర్చిన తల్లిదండ్రులు అక్కడి నుంచి అదృశ్యమయ్యారు. పసికందుకు సంబంధించిన వారు ఎవరూ లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పసికందును నీలోఫర్ ఆస్పత్రి వైద్యులు ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు. ఎన్‌బీసీయూలో చికిత్స అందించి.. శిశువును కాపాడారు. ఆసుపత్రి ఆర్ఎంఓ ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పసికందును సంరక్షణ కోసం శిశు విహార్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. శిశువు తల్లిదండ్రులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.










RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అమెరికా జోక్యంతోనే భారత్-పాక్ బ్యాక్ డోర్ దౌత్యం?



అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ -2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి. గత ఏడాది జులైలో లండన్‌లో జరిగిన ఐఐఎస్ఎస్ ట్రాక్ -1.5 సమావేశంతో ఈ శ్రేణి చర్చలు సరిహద్దు ఉద్రిక్తతలు, దౌత్య వివాదాలతో సాగుతున్నాయి. ముఖ్యంగా పుల్వామా దాడి అనంతరం ఇరుదేశాల మధ్య అధికారిక దౌత్యచర్చలు దాదాపు నిలిచిపోయాయి. ఉగ్రవాదం, చర్చలు రెండూ కలిసి సాగవు అనే విధానాన్ని భారత్ పదేపదే ప్రకటించింది. అయితే ఇటీవలి ఏడాది కాలంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. లండన్‌కు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక పరిశోధనా సంస్థ ఐఐఎస్ఎస్ నిర్వహించిన సమావేశాలు లేదా దాని సదస్సుల సందర్భంగా భారత్ -పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య ట్రాక్-1.5, ట్రాక్ -2 స్థాయి అనధికారిక చర్చలు జరిగినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామం దౌత్య, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు రామ్‌మాధవ్, ఆర్ఎస్ఎస్ నాయకులు దత్తాత్రేయ హోస బోలె అమెరికా, యూరోప్ పర్యటనల తరువాత మరింతగా బలం పుంజుకొన్నాయి. దత్తాత్రేయ హోస బోలె ఇటీవల పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారత్ పాక్‌ల మధ్య సామాజిక, సాంస్కృతిక రంగాలలో ప్రజల మధ్య చర్చలు కొనసాగాలని తెలిపారు. దీన్ని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ సంచాలక మోహన్ భగవత్ కూడా సమర్థిస్తూ ప్రకటన చేశారు. పాక్‌పట్ల మొదటి నుండి వ్యతిరేకంగా ఉండే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు, ఒక్కసారిగా తమ పద్ధతి మార్చుకొని, పాక్‌పట్ల మెతక వైఖరితో వ్యవహరించడంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి ఉందనే ప్రచారం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ తరువాత అమెరికా వైఖరి పూర్తిగా పాక్‌కు అనుకూలంగా ఉండడం, యుద్ధాన్ని మేమే ఆపామని ట్రంప్ ప్రకటించడం, ఆ తరువాతి వ్యాపార ఒప్పందం సంఘటనలు అన్నీ ఈ వాదనకు బలం ఇస్తున్నాయి. ఇరాన్ అమెరికా యుద్ధ విరామంలో కూడా పాక్ చురుకుగా పాల్గొనడంతో, అమెరికా పూర్తిగా పాక్‌కు అనుకూలంగా, భారత్‌పై ఒత్తిడి తెస్తుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ అనధికార సమావేశాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ ఒక్కసారిగా పాక్ భారత్‌ల మధ్య ఒక సంవత్సర కాలంలో 6 సార్లు ఈ సమావేశాలు జరగడం, భారత తరఫున మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ ముకుంద నరవానే, మాజీ దౌత్యవేత్త రుచి ఘనశ్యామ్, బిజెపి నాయకులు రామ్‌మాధవ్ పేర్లు ప్రస్తావించబడ్డాయి. పాకిస్తాన్ తరఫున రహమాన్, సజ్జయిడ్ హైదర్ ఖాన్, పూర్వ ఐఎస్ఐ నేతలు తదితరుల పేర్లు మీడియాలో వచ్చాయి. ట్రాక్ 1.5, ట్రాక్ -2 దౌత్యం అధికారిక ప్రభుత్వ చర్చలుకావు. మాజీ దౌత్యవేత్తలు, రిటైర్డ్ సైనికాధికారులు, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొని పరస్పర అభిప్రాయాలు పంచుకునే వేదికగా వీటిని భావిస్తారు. ప్రపంచంలోని అనేక సంక్షోభ ప్రాంతాల్లో ఇలాంటి చర్చలు గతంలో కూడా జరిగాయి. గత ఏడాది జులైలో లండన్‌లో జరిగిన ఐఐఎస్ఎస్ ట్రాక్ -1.5 సమావేశంతో ఈ శ్రేణి చర్చలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. భారత, పాకిస్తాన్ మాజీ దౌత్యవేత్తలు, భద్రతా నిపుణులు, వ్యూహకర్తలు ఇందులో పాల్గొన్నట్లు మీడియా నివేదించింది. ఆ తరువాత అక్టోబర్‌లో ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన దక్షిణ ఆసియా రక్షణ సంవేశం సందర్భంగా మరో ట్రాక్ -1.5 సమావేశం జరిగినట్లు సమాచారం వెలువడింది. ఈ సమావేశంలో కూడా ఇరు దేశాల మాజీ అధికారులు, వ్యూహాత్మక నిపుణులు పాల్గొన్నట్లు కథనాలు పేర్కొన్నాయి. భారత్- పాక్ మధ్య అనధికారిక సంభాషణల శ్రేణిలో భాగంగా ప్రస్తావించబడింది. ఇందులో మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నట్లు నివేదికలు వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఖతార్ రాజధాని దోహాలో మరో ట్రాక్ -2 సమావేశం జరిగింది. బ్రిటన్‌కు చెందిన ఒక థింక్‌ట్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూడా ఇరుదేశాలకు చెందిన మాజీ దౌత్యవేత్తలు, వ్యూహాత్మక నిపుణులు పాల్గొన్నట్లు సమాచారం వెలువడింది. అత్యంత చర్చనీయాంశమైన సమావేశం జూన్‌లో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన ××రూా ాశీబ్‌ష్ట్రాంఋ ణఋశ్రీశీస్త్రబవ సందర్భంగా వెలుగులోకి వచ్చింది. ఈ సదస్సు పక్కన భారత్- పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య అనధికారిక చర్చలు జరిగినట్లు పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కొంత మంది భారత, పాకిస్తాన్ ప్రముఖుల పేర్లు మీడియాలో ప్రస్తావించబడ్డాయి.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.






ఈరోజు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు,ఎఖీ×ణజ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు . అలాగే జిల్లాలో ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన కమిటీల విషయంలో నిర్మాణంలో భాగంగా మీ విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని. కోరగా దానికి వారు సానుకూలంగా స్పందించి.నూతన కమిటీల విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, వీవీజ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ గారు మరియు యువ నాయకుడు చింతపట్ల పవన్ కుమార్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు,ఎఖీ×ణజ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు . అలాగే జిల్లాలో ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన కమిటీల విషయంలో నిర్మాణంలో భాగంగా మీ విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని. కోరగా దానికి వారు సానుకూలంగా స్పందించి.నూతన కమిటీల విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటామని సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, వీవీజ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ గారు మరియు యువ నాయకుడు చింతపట్ల పవన్ కుమార్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.




మిడ్జిల్ మండలం జెడ్పీటీసీగా ప్రజా జీవితాన్ని ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు నేటితో 20 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు మంత్రులు అభినందనలు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు, శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, శ్రీ వాకిటి శ్రీహరి గారు ముఖ్యమంత్రి గారిని కలిసి అభినందనలు తెలియజేశారు.




## విప్లవ జ్యోతి, మన్యం వీరుడు ... శ్రీ అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి.

## జనం మెచ్చిన నాయకులు




### జూలై 07 న వీ౯ాలా మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ జెండా ఆవిష్కరణలు చేయండి




అలాగే మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరుచున్నాము.

అలాగే జూలై 15 న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయగలరు.

ఇట్లు మేడి పాపన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. దళిత రత్న కేదాసి మోహన్ ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ




## ఉపాధ్యాయులకు ఉచిత అల్పాహారం భోజనం వద్దు

పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు



ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం, భోజనం ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించడం తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని పిఆర్టియు తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల నమోదుకు, విద్యాభివృద్ధికి, ఎండాకాలంలో సైతం బడిబాట విజయవంతం కావడానికి మరియు ప్రభుత్వ పథకాల అమలు విజయవంతం కావడానికి నిరంతరం ప్రభుత్వానికి అందుబాటులో ఉండి అహర్నిశలు కృషి చేసే ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు కాపాడడానికై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రద్దుచేసి డిఏ, పిఆర్సీలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆ అడుగులు పోరాటానికే నడక నేర్పుతాయ్..! ఆ మాటలు ధైర్యానికే ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయ్..!!




శత్రువు ఎవరో తెలియని యుద్ధాన్ని మొదలుపెట్టి,
కుట్రల కత్తులను తుత్తునియలు చేసి
సంకల్పాన్నే ఆయుధంగా మలుచుకుని,
అనుకున్న లక్ష్యాన్ని ముద్దాడిన సాహసికుడు
ప్రజాసేవలో 20 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న రేవంతన్నకు హృదయపూర్వక అభినందనలు!!!
శ్రీమతి కొండా సురేఖ గారు
అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్రనాయకులు






# లక్సెంబర్గ్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కేటీఆర్, జగదీష్ రెడ్డికి ఆహ్వానం అందించిన నల్గొండ యువకుడు అన్విత్ రెడ్డి



**నల్లగొండ, జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్గొండ జిల్లాకు చెందిన బసిరెడ్డి అన్విత్ రెడ్డి ప్రస్తుతం యూరప్‌లోని లక్సెంబర్గ్ దేశంలోని లక్సెంబర్గ్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో మాస్టర్స్ ఇన్ మేనేజ్‌మెంట్ చదువుతున్నారు. ఇదే సమయంలో లక్సెంబర్గ్‌లోని పల్స్ (గ్రాఖురాజు) సంస్థకు ఇండియన్ అంబాసిడర్‌గా నియమితులై మరో అరుదైన గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాజీ మంత్రి, తెలంగాణ యూత్ ఐకాన్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని, అలాగే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, రానున్న అక్టోబర్ నెలలో లక్సెంబర్గ్‌లో నిర్వహించనున్న ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానించారు. సమావేశంలో కేటీఆర్ గారు అన్విత్ రెడ్డి ద్వారా లక్సెంబర్గ్‌లోని విద్యా, పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, అక్కడి ప్రస్తుత పరిస్థితుల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్టోబర్‌లో జరగనున్న ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు, జగదీష్ రెడ్డి గారు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గుర్తింపు తీసుకొస్తున్న అన్విత్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# దొడ్డి కొమరయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి



**నల్లగొండ, జూలై 4 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ--హైదరాబాద్ రోడ్డులోని ఆయన నిలువెత్తు విగ్రహానికి మేయర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, "దున్నే వాడికే భూమి" అనే నినాదంతో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1946 జూలై 4న జనగామ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వాముల కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అతి చిన్న వయసులో తొలి అమరుడిగా నిలిచారని గుర్తు చేశారు.దొడ్డి కొమరయ్య మరణం తెలంగాణ రైతాంగ విరోచిత సాయుధ పోరాటానికి దారి తీసింది పోరాట ఫలితంగా భూస్వాముల ఆధిపత్యానికి ఎదురుదెబ్బ తగిలి వేలాది ఎకరాల భూమి పేదలకు పంపిణీ కావడంతో పాటు అనేక గ్రామాలు ప్రజారాజ్యాలుగా తీర్చిదిద్దిన చారిత్రక ఘట్టం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు. వారి త్యాగాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా నాయకులు పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సుభాష్ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, లొడంగి గోవర్ధన్ యాదవ్, చీర పంకజ్ యాదవ్, ఎడ్ల శ్రీను యాదవ్, సోమన్న, బోయిన సుధాకర్ యాదవ్, పర్వతాలు యాదవ్, తేలు అన్న రవి యాదవ్, మామిడి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికలు -- నామినేషన్లు ముగింపు

**నల్లగొండ /చర్లపల్లి జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చివరి రోజున చైర్మన్ పదవికి రాపోలు భిక్షం (తండ్రి: రంగయ్య) తన నామినేషన్‌ను దాఖలు చేశారు. తన ప్యానల్ తరఫున డైరెక్టర్లుగా రాపోలు శ్రీనివాసులు (తండ్రి: వెంకయ్య), గంజి రమేష్ (తండ్రి: చొక్కాయ), రాపోలు నరసింహ (తండ్రి: లింగయ్య), రాపోలు యాదగిరి (తండ్రి: వెంకయ్య), గడ్డం సునీత (భర్త: సైదులు), గజం జయసుధ (భర్త: యాదగిరి), డబ్బుల భాస్కర్ (తండ్రి: సత్తయ్య), రాపోలు విజయ్ (తండ్రి: శరభయ్య) తదితరులు తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి రాపోలు భిక్షం మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొంటూ, తన ప్యానల్‌కు మద్దతు ఇచ్చి విజయం సాధించేందుకు సహకరించాలని ఆయన కోరారు.ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో సంఘంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా సభ్యులతో సంప్రదింపులే తరువాయి.





# వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.12 లక్షల స్కాలర్‌షిప్‌ల పంపిణీ




**నల్లగొండ,జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా 41 మంది విద్యార్థులకు సుమారు రూ.12 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను వై ఆర్ పి ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవి ప్రసాద్ (వై ఆర్ పి) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలిశాల రవి ప్రసాద్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్య, వైద్య రంగాల్లో పేదలకు అవసరమైన స్థాయిలో ఉచిత సహాయ కార్యక్రమాలు అందుబాటులో లేవని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల చదువు ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలో ఆగిపోకూడదనే సంకల్పంతో ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "కష్టపడి చదవండి.. క్రమశిక్షణతో ఎదగండి.. తల్లిదండ్రులు చెప్పిన మాట వినండి. సమాజం నుంచి మీరు సహాయం పొందినప్పుడు, అదే సమాజానికి తిరిగి సేవ చేయడం మీ బాధ్యత. మీలాంటి పేద విద్యార్థులకు మీరు చేయూతనిచ్చినప్పుడే మీ విజయానికి నిజమైన అర్థం ఉంటుంది. ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత సేఫ్ జోన్‌లోనే ఉండిపోకుండా సమాజ సేవలో భాగస్వాములు కావాలి. పెద్ద కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకునేందుకు పట్టుదలతో కృషి చేయండి. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన 'కలలు కనండి.. ఆ కలలను నిజం చేసేందుకు శ్రమించండి' అనే సందేశాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలి" అని సూచించారు. అబ్దుల్ కలాం చిన్నతనంలో పేపర్ బాయ్‌గా పనిచేస్తూ దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, అలాగే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా సాధారణ కుటుంబంలో పెరిగి చిన్ననాటి నుంచి కష్టపడి పనిచేసి అత్యున్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని కష్టపడటం, క్రమశిక్షణ, అంకితభావం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతోనే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు సంస్కారం, సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమలాంటి విద్యార్థులకు చేయూతనందించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని పట్టుదల, అంకితభావంతో కృషి చేస్తే బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. వైఆర్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది స్కాలర్‌షిప్‌లతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది సుమారు రూ.80 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను 100 మందికి పైగా విద్యార్థులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఆర్పీ ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి యామా దయాకర్, 48వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్, ఫౌండేషన్ డైరెక్టర్ శరత్‌చంద్ర, రాఘవాచారి, రవీంద్ర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయపూర్వక ధన్యవాదాలు??

నా జన్మదినం సందర్భంగా వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా, ఫోన్ కాల్స్, సందేశాలు, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ??అలాగే నా జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కల నాటడం, పండ్ల పంపిణీ తదితర వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. మీ సేవా స్ఫూర్తి నాకు మరింత బాధ్యతను గుర్తు చేసింది.మీరు నాపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదం నాకు మరింత శక్తిని, స్ఫూర్తిని ఇస్తాయి. మీ అందరి సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో నిరంతరం కృషి చేస్తాను.మీ అందరి ప్రేమాభిమానాలకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు.ఇట్లు:
మీ నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు, దేవరకొండ నియోజకవర్గం






ఈరోజు కొత్తగా వచ్చిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్ గారినీ మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి సెక్రటరీ లిచేవెళ్ల బాలయ్య బాబులికమిషనర్ కలిసిన వారిలో నూతనంగా ఎన్నికైన వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ప్రెసిడెంట్ నామ్ రాజిరెడ్డి గారు మరియు ఉప్పల్ యూత్ ప్రెసిడెంట్ ఆకారపు అరుణ్ రంజిత్ రెడ్డి భాను భాస్కర్ అశోక్ కృష్ణ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక క్రమశిక్షణతోనే తెలంగాణ అభివృద్ధి -- ఆదాయ పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి: చింతల నిర్మల రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్,తెలంగాణ.




**హైదరాబాద్ జులై 03:**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి, తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే ఆర్థిక క్రమశిక్షణే ప్రధాన ఆధారం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ఆదాయ సమీకరణపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి అన్ని శాఖలకు కీలక దిశానిర్దేశం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను ప్రతి శాఖ తప్పనిసరిగా సాధించేందుకు కృషి చేయాలని, శాఖల పనితీరు, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలని సీఎం అధికారులను ఆదేశించారని వివరించారు.అలాగే ప్రజలకు ఉపయోగపడే పెండింగ్ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి సూచించారని చింతల నిర్మల రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆదాయ వనరులను పెంచడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా ఉండాలంటే ఆదాయ సమీకరణ అత్యంత కీలకమని, అదే రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది అవుతుందని ఆమె అన్నారు. పారదర్శక పాలన, క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ ద్వారానే తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చింతల నిర్మల రెడ్డి వెల్లడించారు.ఆర్థిక క్రమశిక్షణ, సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత అనే మూడు అంశాలతో ప్రభుత్వం ముందుకు సాగడం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# శుభాకాంక్షలు రేవంత్ అన్నా...




మిత్రులారా...రేవంత్ అన్నకి మాకు 2016 నుండి జూన్ 2 వ తేదీ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు తెలంగాణ జనజాతర బారి బహిరంగ సభకు ఆహ్వానం పలకడానికి ఎన్టీఆర్ భవన్ లో దాధాపు 2 గంటల చర్చ, భవిష్యత్తు రాజకీయాలు తెలంగాణలో ఎట్లుంటవో ముందే మాట్లాడటం, మీ ఉస్మానియా లీడర్ లు నాకు సపోర్ట్ ఉంటె మనమే తెలంగాణాలో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేస్తాము అని చెప్పిన మాటల సందర్బం సరిగ్గా ఉదయం 11.30 గంటలు చాయ్ తాగుతూ మాట్లాడిన మాటలు ఈ సంధర్భములో నా చెవులలో వినబడుతున్నవి అందుకే మిత్రులారా క్రుషి , పట్టుదల, నిజాయితీ, నీతి మరియు చక్కని ప్రవర్తనా నియమావాలి ఉంటె ఈ సమాజం మనల్ని నడిపిస్తుంది
చీశీవ:
ఈ సభ చేసినందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాపై కోర్టు ధిక్కరన కేసులు పెట్టాడు అందులో రేవంత్ అన్నాూ1 నిందితుడు ఇప్పటికి కోర్టు పెషికి అన్నకి నోటీసులు వస్తునే ఉంటవి
డాక్టర్ గడ్డం శ్రీనివాస్ టీపీసీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ాజ డిపార్ట్మెంట్
జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్

# మహిళా సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి కృషి ఆదర్శనీయం: చెన్నూరి విజయలక్ష్మి డీసీసీ జనరల్ సెక్రటరీ మహబూబాబాద్ జిల్లా

మహబూబాబాద్ జూలై 3 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ చెన్నూరి విజయలక్ష్మి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని జెడ్పీటీసీ స్థాయి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఎదిగిన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాజిక న్యాయం, బీసీ సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని ఆమె కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందన్నారు. అలాగే మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల కేటాయింపు వంటి నిర్ణయాలు మహిళల స్వయం ఉపాధికి కొత్త అవకాశాలు కల్పించాయని చెప్పారు. బీసీ మహిళగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెన్నూరి విజయలక్ష్మి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, మహిళల అభ్యున్నతి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆయన మరింత కాలం విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో మరెన్నో విజయాలు సాధించాలని కోరుతూ జిల్లా మహిళల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

మీ చెన్నూర్ విజయలక్ష్మి డీసీసీ జనరల్ సెక్రటరీ మహబూబాబాద్ జిల్లా

# జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి వరకు 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం.. రేవంత్ రెడ్డికి మంత్రుల అభినందనలు

హైదరాబాద్,జూలై 4 ( అన్వేషనేత్రం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పీటీసీగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానాన్ని ముఖ్యమంత్రి పదవి వరకు విజయవంతంగా కొనసాగిస్తూ 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "ప్రజల మధ్య నుంచి ఎదిగి, ప్రజా సమస్యల పరిష్కారానికే రాజకీయాలను అంకితం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయన నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై సమర్థంగా ముందుకు సాగుతోంది. రవాణా రంగం ఆధునికీకరణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చూపుతున్న దూరదృష్టి ఆదర్శప్రాయమైంది. ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, సంక్షేమ పథకాల సమర్థ అమలు ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రికి ఈ 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఒక మైలురాయి. ఆయన మరింత విజయవంతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. అనంతరం మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



నల్గొండ జిల్లా :-

చిట్యాల పట్టణంలోని దీ= ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన హెడ్ మాస్టర్ శ్రీ బాదం బిక్షపతి గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, బాదం బిక్షపతి గారు తన సేవాకాలంలో ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. విద్యా రంగానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.











నల్గొండ జిల్లా :-

వేములపల్లి మండలం శెట్టిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన బండారు రైస్ ఇండస్ట్రీస్ ను గౌరవ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు, మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు, ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ గారు, డీసీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గారు తదితర నాయకులు ప్రారంభించారు.





ఖమ్మం జిల్లా :-

ఖమ్మం పట్టణానికి చెందిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

# ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంతన్న కు శుభాకాంక్షలు...

జడ్పీటీసీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మీ ప్రస్థానం కోట్లాది మందికి స్ఫూర్తిదాయకం. ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

శ్రీ కొండా మురళీధర్ రావుగారు
వరంగల్ మాజీ ఎమ్మెల్సీ
మీ... సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్
కొండా యువసేన రాష్ట్ర నాయకులు




# వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.12 లక్షల స్కాలర్‌షిప్‌ల పంపిణీ



నల్లగొండ,జులై 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి):

వై ఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా 41 మంది విద్యార్థులకు సుమారు రూ.12 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను వై ఆర్ పి ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవి ప్రసాద్ (వై ఆర్ పి) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎలిశాల రవి ప్రసాద్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్య, వైద్య రంగాల్లో పేదలకు అవసరమైన స్థాయిలో ఉచిత సహాయ కార్యక్రమాలు అందుబాటులో లేవని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల చదువు ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలో ఆగిపోకూడదనే సంకల్పంతో ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "కష్టపడి చదవండి.. క్రమశిక్షణతో ఎదగండి.. తల్లిదండ్రులు చెప్పిన మాట వినండి. సమాజం నుంచి మీరు సహాయం పొందినప్పుడు, అదే సమాజానికి తిరిగి సేవ చేయడం మీ బాధ్యత. మీలాంటి పేద విద్యార్థులకు మీరు చేయూతనిచ్చినప్పుడే మీ విజయానికి నిజమైన అర్థం ఉంటుంది. ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత సేఫ్ జోన్‌లోనే ఉండిపోకుండా సమాజ సేవలో భాగస్వాములు కావాలి. పెద్ద కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకునేందుకు పట్టుదలతో కృషి చేయండి. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన 'కలలు కనండి.. ఆ కలలను నిజం చేసేందుకు శ్రమించండి' అనే సందేశాన్ని జీవితంలో ఆచరణలో పెట్టాలి" అని సూచించారు. అబ్దుల్ కలాం చిన్నతనంలో పేపర్ బాయ్‌గా పనిచేస్తూ దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, అలాగే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా సాధారణ కుటుంబంలో పెరిగి చిన్ననాటి నుంచి కష్టపడి పనిచేసి అత్యున్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని కష్టపడటం, క్రమశిక్షణ, అంకితభావం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయడం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతోనే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు సంస్కారం, సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత తమలాంటి విద్యార్థులకు చేయూతనందించి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని పట్టుదల, అంకితభావంతో కృషి చేస్తే బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. వైఆర్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది స్కాలర్‌షిప్‌లతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది సుమారు రూ.80 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను 100 మందికి పైగా విద్యార్థులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఆర్పీ ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి యామా దయాకర్, 48వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్, ఫౌండేషన్ డైరెక్టర్ శరత్‌చంద్ర, రాఘవాచారి, రవీంద్ర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూర్యాపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా వెలుగు వెంకన్న

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :04(అన్వేషనేత్రం):



కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న నియామకమయ్యారు. 2000 సంవత్సరంలో పెద్దిరెడ్డి రాజా ఆధ్వర్యంలో టీడీపీలో పనిచేసిన ఆయన 2016 నుంచి పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. 2014లో టీడీపీ పట్టణ కార్యదర్శి పని చేశారు. 2014లో టీడీపీ పార్టీ తరఫున ఆయన సతీమణి వెలుగు సంతోషి కౌన్సిలర్‌గా గెలుపొందారు. 2017లో పటేల్ రమేష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019, 2026 సంవత్సరంలో 48వ వార్డు కౌన్సిలర్ గా రెండుసార్లు గెలుపొందారు. 2014లో చైర్మన్ పదవి అవకాశం కోల్పోయారు. 2026లో వైస్ చైర్మన్ పదవి ఆశించినా దక్కలేదు. శుక్రవారం పట్టణ పార్టీ అధ్యక్షులుగా నియామకం కావడంతో ఆయన అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయనకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెలుగు వెంకన్న మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులుగా తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ నాయకులు సర్వోత్తమ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్యాపేట మండల అధ్యక్షునిగా కోతి గోపాల్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి జులై :04 (అన్వేషనేత్రం):

కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులుగా సూర్యాపేట మండలం కాసరబాద సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి రెండవ సారి నియమితులయ్యారు. ఈయన 2019లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, 2021, 2026లో మండల అధ్యక్షులుగా నియామకమయ్యారు. రెండు సార్లు కాసరబాద గ్రామానికి ఉప సర్పంచ్‌గా, ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట







## లైంగిక ఆరోపణలతో చిక్కుల్లో పడ్డ కేప్ వెర్డే

2026 ఫిఫా ప్రపంచ కప్?లో నాకౌట్ దశకు అర్హత సాధించి చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే ఇప్పుడు చిక్కుల్లో చిక్కుకుంది. ఆ జట్టు కెప్టెన్ ర్యాన్ మెండిస్‌పై అత్యాచార ఆరోపణలు వచ్చాయి. రౌండ్ 32లో అర్జెంటీనాతో మ్యాచ్?కు సిద్ధమవుతున్న ఈ సమయంలో మెండిస్‌పై ఈ సంచలన ఆరోపణలు కేప్ వెర్డే టీమ్?ను కుదిపేస్తున్నాయి. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని, సంబంధింత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఫిఫా తెలిపింది. ఈ విషయాన్ని బ్రెజిల్?కు చెందిన 'గ్లోబో' మీడియా సంస్థ నివేదించింది. ఆ నివేదిక ప్రకారం ఈ ఘటన 2026 మార్చిలో జరిగింది. ఈ ఏడాది న్యూజిలాండ్‌లో జరిగిన ఫిఫా సిరీస్ టోర్నమెంట్?లో కేప్ వెర్డే టీమ్ ట్రాన్స్లేటర్?గా పనిచేస్తున్న తనపై మార్చి 27న మెండిస్ అత్యాచారం చేశాడని బ్రెజిలియన్ మహిళ ఫిర్యాదు చేసింది. ఆక్లాండ్‌లోని తన హోటల్ గదిలోకి, ఆ ఆటగాడు బలవంతంగా చొరబడి, తనపై లైంగికంగా దాడి చేశాడని ఆ మహిళ ఆరోపణలు చేసింది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడినట్లు వైద్య పరీక్షలు తేలిందని ఆ నివేదిక పేర్కొంది. ఆమె ఈ విషయాన్ని జట్టులోని ముగ్గురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు దీనిపై స్పందించలేదని గ్లోబో నివేదిక పేర్కొంది.బ్రెజిల్ మహిళ ఆరోపణలపై ఫిఫా స్పందించింది. ఈ విషయాన్ని సీరియస్?గా పరిగణిస్తున్నామని తెలిపింది. అలాగే ఈ విషయంలో న్యూజిలాండ్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఫిఫా తెలిపింది. అయితే ప్రస్తుతం ఈ అంశంపై దర్యాప్తు కొనసాగుతున్నందున ఈ సమయంలో దీనిపై మరింత వ్యాఖ్యానించబోమని ఫిఫా పేర్కొంది. కాగా, ఈ ఫిఫాలో అంచనాలు లేకుండా తొలిసారి ఎంట్రీ ఇచ్చిన కేప్ వెర్డే అందర్నీ ఆశ్చర్యపరుస్తూ నాకౌట్ దశకు అర్హత సాధించింది. గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్? కూడా నెగ్గకుండానే ఆ జట్టు రౌండ్ ఆఫ్ 32కు వెళ్లడం విశేషం. గ్రూప్ ఎలో ఉన్న ఈ జట్టు ఇప్పటిదాకా మూడు మ్యాచ్?లు ఆడితే ఒక్క మ్యాచ్?లోనూ ఓటమి లేకుండా అన్నీ డ్రా చేసుకుంది. తొలుత ఛాంపియన్ జట్టు స్పెయిన్?ను అద్భుతంగా నిలువరించింది. ఆ జట్టును ఒక్క గోల్? కొట్టకుండా అడ్డుకొని మ్యాచ్ డ్రా చేసుకుంది. ఆ తర్వాత వరుసగా ఉరుగ్వే, సౌది అరేబియాతో మ్యాచ్?ను కూడా డ్రా చేసుకుంది. దీంతో గ్రూప్ ఎ నుంచి నాకౌట్ దశకు వెళ్లింది. ఇక రౌండ్ ఆఫ్ 32లో కేప్ వెర్డే బలమైన అర్జెంటీనాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ జూలై 4 న ఉదయం 3:30 జరగనుంది. ఈ ప్రపంచ కప్‌లో జరిగిన మూడు గ్రూప్ దశ మ్యాచ్‌లలోనూ మెండిస్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.


## ఉత్కంఠ పోరులో కెనడా రికార్డు విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 నాకౌట్ పోరులో కెనడా చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో కెనడా 1-0 గోల్స్ తేడాతో సౌతాఫ్రికాను ఓడించి, ప్రపంచకప్‌లో మొట్టమొదటిసారిగా 'రౌండ్ ఆఫ్ 16'లోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరి నిమిషంలో కెనడా మిడ్‌ఫీల్డర్ స్టీఫెన్ యూస్టాకియో కొట్టిన గోల్ ఆ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు గోల్ కోసం హోరాహోరీగా తలపడ్డాయి. తొలి అర్ధభాగంలో సౌతాఫ్రికా జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతూ కెనడా డిఫెన్స్‌ను పరీక్షించింది. అయితే, ఫైనల్ పాస్‌లు సరిగ్గా అందకపోవడంతో వారు గోల్ చేసే సువర్ణ అవకాశాలను చేజార్చుకున్నారు. మరోవైపు ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కెనడాకు వరుసగా రెండు గోల్స్ చేసే అవకాశాలు వచ్చాయి. కానీ, సౌతాఫ్రికా గోల్‌కీపర్ రోన్వెన్ విలియమ్స్ అద్భుతంగా సేవ్ చేశాడు. రెండో అర్ధభాగంలో కెనడా ఆటపై పూర్తి నియంత్రణ సాధించింది. మ్యాచ్ 75వ నిమిషంలో కెనడా స్టార్ ప్లేయర్ అల్ఫోన్సో డేవిస్ మైదానంలోకి అడుగుపెట్టడంతో జట్టులో సరికొత్త ఉత్సాహం వచ్చింది. డేవిస్ రాకతో కెనడా అటాకింగ్ వేగవంతం చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసి ఎక్స్‌ట్రా టైమ్‌కు వెళ్తుందని అభిమానులు భావిస్తున్న తరుణంలో, 92వ నిమిషంలో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సౌతాఫ్రికా డిఫెండర్లు బంతిని క్లియర్ చేయడంలో చేసిన చిన్న పొరపాటును యూస్టాకియో అద్భుతంగా వాడుకున్నాడు. బాక్స్ అంచున తనకు దొరికిన బౌన్సింగ్ బాల్‌ను గోల్ పోస్ట్ లెఫ్ట్ కార్నర్‌లోకి పంపాడు. సౌతాఫ్రికా కీపర్ ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ ఏకైక గోల్‌తో కెనడా విజయం ఖరారైంది. మరోవైపు, ఈ ఓటమితో దక్షిణాఫ్రికా జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ, తమ ఫుట్‌బాల్ చరిత్రలోనే మొదటిసారి ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుని గర్వంగానే వెనుదిరిగింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఫిఫా ప్రపంచకప్ 2026' సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. శనివారంతో ముగిసిన టోర్నీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లను వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో అభిమానులు తరలివచ్చారు. కేవలం గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకే రికార్డు స్థాయిలో 46 లక్షలకు పైగా మంది అభిమానులు స్టేడియాలకు హాజరైనట్లు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా ప్రకటించింది. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఇదివరకు ఎన్నడూ లేనంత మంది ప్రేక్షకులు ఈ లీగ్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించారని ఫిఫా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడంచింది. ఫిఫా ప్రపంచకప్ 2026 సాధిస్తున్న అపూర్వ విజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు.

## రోహిత్ శర్మ సక్సెస్ సీక్రెట్ ఇదే..

క్రికెట్ మైదానంలో పరుగుల వరద పారించే టీమిండియా స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ స్టైల్‌కు కోట్లాది మంది అభిమానులున్నారు. అయితే కఠోర శ్రమ, అద్భుతమైన ప్రతిభతో పాటు రోహిత్ సక్సెస్ వెనుక కొన్ని సీక్రెట్స్, నమ్మకాలు ఉన్నాయనే విషయం మీకు తెలుసా? ఆటగాళ్ల నమ్మకాలు.. హిట్‌మ్యాన్ సెంటిమెంట్లు..: క్రికెట్ ప్రపంచంలో ప్రతిభ ఎంత ముఖ్యమో.. అదృష్టం కూడా అంతే కీలకమని చాలామంది ఆటగాళ్లు నమ్ముతుంటారు. మైదానంలోకి అడుగుపెట్టే ముందు ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అలవాటు లేదా సెంటిమెంట్ ఉంటుంది. పూర్వకాలం నుంచి నేటి తరం ఆటగాళ్ల వరకు ఏదో ఒక నమ్మకాన్ని గుడ్డిగా అనుసరిస్తూనే ఉన్నారు. మన భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇందుకు మినహాయింపు కాదు. తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత విజయాలు సాధించిన రోహిత్.. ప్రతి మ్యాచ్‌కు ముందు మూడు ప్రత్యేకమైన అలవాట్లను, సెంటిమెంట్లను తూచా తప్పకుండా పాటిస్తుంటారు.కాఫీ గ్లాసుతోనే రోహిత్ రోజు షురూ..: రోహిత్ శర్మ రోజువారీ జీవితంలో కాఫీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. మ్యాచ్ ఉన్న రోజు ఉదయం నిద్ర లేవగానే హిట్‌మ్యాన్ కచ్చితంగా కాఫీ గ్లాసుతోనే తన రోజును ప్రారంభిస్తారు. ఉదయాన్నే కాఫీ తాగడం వల్ల ఆ రోజంతా తనకు ఎంతో అదృష్టం కలిసివస్తుందని రోహిత్ బలంగా నమ్ముతారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA







## రావు బహదూర్‌కు మహేశ్ వాయిస్ ఓవర్

టాలీవుడ్ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైకలాజికల్ డ్రామా 'రావు బహదుర్'. ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సమర్పణలో జీఎమ్‌బి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా ట్రైలర్‌కు స్వయంగా మహేష్ బాబే వాయిస్ ఓవర్ అందించడం విశేషం. నాటకానికి లాజిక్ ఉండదు అంటారు.. కానీ నాటకానికి మాయ తోడైతే లాజిక్కే మారిపోతుంది అంటూ సాగే మహేష్ బాబు గంభీరమైన వాయిస్ ఓవర్ ట్రైలర్‌కు ప్రాణం పోసింది. ఒక వ్యక్తి చనిపోవాల్సిన సమయం కంటే ఏడాది పాటు ఎక్కువ కాలం ఎలా బతికాడు? ఒక చిన్న అనుమానం ఒక మనిషి జీవితాన్ని, అతని విధిని ఎలా మార్చేసింది.. అనే ఇంట్రెస్టింగ్ పాయింట్‌తో ట్రైలర్ సరికొత్తగా సాగింది. తెలుగు సినిమాలో ఇప్పటివరకు ఎవరూ చూడని ఒక మైండ్ బ్లోయింగ్ లాంటి ఎక్స్‌పీరియన్స్‌ను ఈ చిత్రం అందించబోతోందని మహేష్ బాబు తన వాయిస్ ఓవర్ ద్వారా హామీ ఇచ్చారు. చివరి స్టేజ్ లివర్ క్యాన్సర్‌తో మరణానికి దగ్గరై, మిరాకిల్‌గా బతికిన వ్యక్తిగా, 'రామప్ప' అలియాస్ 'రావు బహదుర్' పాత్రలో సత్యదేవ్ తన నట విశ్వరూపం చూపించారు. డార్క్ కామెడీ, సస్పెన్స్, మ్యాజికల్ రియలిజం కలబోసిన ఈ ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తోంది.

## ఆల్ఫా సెన్సార్ పూర్తి...3న విడుదల

శివ్ రావైల్ దర్శకత్వంలో, అలియా భట్, శర్వరి ప్రధాన పాత్రలు పోషిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా'. జులై 3న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమాలో కొన్ని మార్పులు చేయాలని కోరింది. ద్వితీయార్ధంలో వచ్చే కొన్ని సన్నివేశాల తీవ్రతను తగ్గించి, ప్రత్యామ్నాయ దృశ్యాలను పెట్టాలని సూచించింది. ప్రథమార్ధంలోని ఓ డైలాగ్‌ను తొలగించి, మరో రెండు సంఘటనల విజువల్స్‌ను తగ్గించాలని ఆదేశించింది. మద్యం తీసుకునే సన్నివేశాల్లో గమనిక వేయాలని, మూవీలోని అన్ని పాటలకూ సబ్‌టైటిల్స్ జోడించాలని కోరింది. సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ కోసం వారి తల్లిదండ్రుల నుంచి అనుమతి లేఖను సమర్పించాలని ఆదేశించింది.



## కాగితం పడవలు బృందానికి చిరు అభినందనలు

కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ, కాలక్రమేణా ఒక చిత్ర నిర్మాతగా మారిన మెగా అభిమాని అంజనప్ప , 45 మంది తన స్నేహితులు, 'కాగితం పడవలు' చిత్రబృందంతో కలిసి చిరంజీవి పై ఉన్న అభిమానంతో, వందల కిలోమీటర్లు ప్రయాణించి మరీ హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. 'రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి' అని మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన పిలుపును గుండెల్లో నింపుకుని, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటంలో మెగాభిమానులు ఎప్పుడూ ముందుంటారని మరోసారి వారంతా నిరూపించారు. ఈ విషయం చిరంజీవి వరకు చేరడంతో ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. విశేషం ఏంటంటే.. అంజనప్ప ఇంతవరకు చిరంజీవిని నేరుగా కలవలేదు. కేవలం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి తన బాధ్యతగా తన చిత్ర బృందంతో కలిసి రక్తదానం చేసి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి.. సినిమా షూటింగ్, ఇతర సామాజిక కార్యక్రమాలతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ.. అంజనప్ప అండ్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ స్వయంగా ఒక లెటర్ పంపించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434

# ఓటర్ల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి

**- ఐటీడీఏ పీవో బి. రాహుల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, జూలై 4 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దిష్టంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. శనివారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల రైతు వేదికలో బీఎల్వోలు, సూపర్వైజర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్యుమరేషన్ ఫారాలు పూరించే సమయంలో ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ముఖ్యంగా 2002 ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం సరైన బాక్స్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలకు ఫారాల పూరింపు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూసుకోవాలని, 2002 జాబితాలో ఓటు లేకపోతే సంబంధిత బంధువుల వివరాలను నమోదు చేయాలని, అలాగే ప్రస్తుతం నివాస వివరాలు, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వివరాలు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వివాహితులైతే జీవిత భాగస్వామి పేరు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ నమోదు చేయాలని, అవివాహితులైతే ఆ కాలమ్ ఖాళీగా ఉంచాలని చెప్పారు. భవిష్యత్తులో ఓటరు పేరు జాబితా నుంచి తొలగిపోకుండా ఉండేందుకు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి సర్టిఫికెట్, రేషన్ కార్డు, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల పత్రం, ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ ధ్రువీకరణ పత్రం,



ఇంటి అద్దె రసీదు లేదా విద్యుత్ బిల్లు వంటి అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచి బీఎల్వోలకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీవీటీజీ అధికారి గన్యా నాయక్, తహసీల్దార్ నరేష్, ఎన్నికల డీటీఆర్ఓ రామారావు, రమేష్, బీఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట మల్లారం రైతు వేదికలో మొక్క నాటిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, జూలై 4( అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని గుట్ట మల్లారం రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన హరిత కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఐఏఎస్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి ఆవరణలో పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, మణుగూరు మండల తహసీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అపర్ణ కుటుంబాన్ని ఆదుకున్న జిల్లా ప్రెస్ క్లబ్

**- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో**

**- రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత**

**.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జూలై 4,(అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విలేకరి అపర్ణ కుటుంబాన్ని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ పరామర్శించి అండగా నిలిచినరు. అపర్ణ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఆయన, ఆమె కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి జిల్లా ప్రెస్ క్లబ్ తరఫున రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టుల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అపర్ణ జర్నలిజం రంగంలో తన సేవలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఆమె అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి




ఈ లోటు ఎప్పటికీ తీరనిదేనని, అయితే ప్రెస్ క్లబ్ తరఫున సాధ్యమైనంత సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం అందుకున్న అపర్ణ కుటుంబ సభ్యులు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పడం ఎంతో



ఊరటనిచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, సహచర పాత్రికేయుల పట్ల మానవతా దృక్పథంతో స్పందించి సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు, అన్వేషనేత్రం రిపోర్టర్ మరియు మిగతా రిపోర్టర్స్ వారికి ఆర్థిక సాయం అదేవిధంగా తోటి పాత్రికేయులు, సహాయ సహకారాలతో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ చేతుల మీదగా అపర్ణ కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో అపర్ణ కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ జస్టిస్ జె.శ్రీనివాస ను కలిసి వినతి పత్రం అందజేత

**మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, జూలై 4 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హై కోర్ట్ జస్టిస్ జె శ్రీనివాస్ కొత్తగూడెం జిల్లా కోర్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా మణుగూరు బార్ అసోసియేషన్ ఎక్స్ క్యూటివ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు . మణుగూరు కోర్ట్ భవన సముదాయానికి రిటర్నింగ్ వాల్ తో పాటు కోర్టు లో మౌళిక సదుపాయాల కల్పన పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. మణుగూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రకాని గురుకృష్ణ,జనరల్ సెక్రటరీ వీర మధుసూదన్,వైస్ ప్రెసిడెంట్ సావిత్రి, సీనియర్ న్యాయవాదులు ఎస్.వి రమణారెడ్డి,రామ్ మోహన్, గోడిశాల వెంకట రత్నం , నాగార్జున రెడ్డి పాల్గొన్నారు







# రోజురోజుకూ ఉధృతమవుతున్న సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు

**- ఆరో రోజుకు చేరిన ఉద్యమం -- పే అప్‌గ్రేడేషన్, పి ఆర్ పి విడుదల చేయాలని అధికారుల డిమాండ్**

**- సింగరేణి యాజమాన్యం స్పందించకపోతే ఉద్యమం మరింత ఉధృతం: - సీఎం ఓ ఏ ఐ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జూలై 4 (అన్వేషనేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( సి ఎం ఓ ఏ ఐ) మణుగూరు ఏరియా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఉద్యమం శనివారం ఆరో రోజుకు చేరుకుంది. కోల్ ఇండియాలో అమలులో ఉన్న పే అప్‌గ్రేడేషన్‌ను సింగరేణి అధికారులకు కూడా తక్షణమే వర్తింపజేయాలని, గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న




పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ( పి ఆర్ పి) బకాయిలను వెంటనే విడుదల చేయాలని అధికారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పాదకత పెంపు, లాభాల సాధనలో అధికారులు కీలక పాత్ర పోషిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, కోల్ ఇండియా అధికారులకు అమలవుతున్న పే అప్‌గ్రేడేషన్‌ను సింగరేణి అధికారులకు వర్తింపజేయకపోవడం, రెండేళ్లుగా రావాల్సిన పి ఆర్ పి బకాయిలను విడుదల చేయకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. రోజురోజుకూ అధికారుల




న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న పోరాటం మరింత బలపడుతుందే తప్ప తగ్గదని స్పష్టం చేశారు. యాజమాన్యం వెంటనే సానుకూలంగా స్పందించి అధికారుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆరో రోజు రిలే నిరాహార దీక్షలో భార్గవ్, చైతన్య, దేవేందర్ బాబు, ముఖేష్, వేముల ప్రకాష్, సందీప్, మనోహర్, సిద్ధార్థ, బిందు సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటిస్తూ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు తెలిపారు.

# ఈపీఎఫ్ఓలో కీలక మార్పులు.. ఇకపై ఆ సేవలు ఉమంగ్ యాప్‌లోనే!

**ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ మెంబర్ పోర్టల్‌లో భారీ మార్పులు**

**యూఏఎన్ యాక్టివేషన్, జనరేషన్ సేవలు ఉమంగ్ యాప్‌కు బదిలీ**

**ఈ సేవల కోసం ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి**

**డెత్ క్లెయిమ్‌ల సదుపాయం పాత పోర్టల్‌లోనే యథాతథం**

**మర్చిపోయిన యూఏఎన్‌ను తిరిగి పొందే ప్రక్రియ మరింత సులభతరం**

**న్యూఢిల్లీ,జూలై4**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సేవలను ఆధునికీకరించే ప్రక్రియలో భాగంగా కీలక మార్పులు చేసింది. సిస్టమ్ అప్‌గ్రేడ్ తర్వాత సరికొత్త యూనిఫైడ్ మెంబర్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ మార్పుల వల్ల పీఎఫ్ ఖాతాదారులకు వేగవంతమైన, మరింత సురక్షితమైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఇప్పటివరకు ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న కొన్ని ముఖ్యమైన సేవలను ప్రభుత్వానికి చెందిన 'ఉమంగ్' యాప్‌కు బదిలీ చేసింది. ముఖ్యంగా యూనివర్సల్ అకౌంట్ నంబర్ (యూఏఎన్) యాక్టివేషన్, కొత్త యూఏఎన్ జనరేషన్ వంటివి ఇకపై ఉమంగ్ యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటికి ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి చేసింది. ఈ కొత్త మార్పులు, వాటి ప్రభావంపై పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి.

**ఉమంగ్ యాప్‌కు మారిన యూఏఎన్ సేవలు**

ఈపీఎఫ్ఓ తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుల్లో ఇది ప్రధానమైనది. ఖాతాదారుల గుర్తింపును మరింత పటిష్టంగా ధ్రువీకరించుకోవడానికి, సేవలను సురక్షితంగా మార్చడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పీఎఫ్ సభ్యులు తమ యూఏఎన్‌ను యాక్టివేట్ చేసుకోవాలంటే ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్‌లో సాధ్యం కాదు. దానికి బదులుగా కింది పద్ధతిని అనుసరించాలి. మొదటగా మీ స్మార్ట్‌ఫోన్‌లో ఉమంగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓపెన్ చేయాలి. అందులో ఈపీఎఫ్ఓ సర్వీసుల విభాగానికి వెళ్లాలి. 'ఖాూచీ ాావతీజఱఎవం ఎ్టతీశీబస్త్రష్ట ఖీఱఎవ ాాబ్ష్ట' అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత 'ఖాూచీ ాా్ఝఅజుఫఅశీఅ' పై క్లిక్ చేయాలి. ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను పూర్తి చేసి, స్క్రీన్‌పై వచ్చే సూచనలను పాటించాలి. ఈ వెరిఫికేషన్ విజయవంతం కాగానే మీ యూఏఎన్ యాక్టివేట్ అవుతుంది.

**యూఏఎన్ లేని పాత సభ్యులు ఏం చేయాలి?**

ఇప్పటికే పీఎఫ్ ఖాతా ఉండి, యూఏఎన్ కేటాయించని సభ్యులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారు కూడా ఉమంగ్ యాప్ ద్వారా కొత్త యూఏఎన్‌ను పొందవచ్చు. ఈ ప్రక్రియలో భాగంగా వారు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించాలి. ఆ తర్వాత అవసరమైన సభ్యుల వివరాలను నమోదు చేసి, ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను పూర్తి చేయాలి. ఇలా జనరేట్ అయిన కొత్త యూఏఎన్‌ను వారి పాత పీఎఫ్ ఖాతాతో లింక్ చేస్తారు. దీనివల్ల పాత ఖాతాలోని బ్యాలెన్స్ కొత్త యూఏఎన్‌కు సురక్షితంగా బదిలీ అవుతుంది.

**మర్చిపోయిన యూఏఎన్‌ను తిరిగి పొందడం సులభం**

కొత్తగా అప్‌గ్రేడ్ అయిన పోర్టల్‌లో యూఏఎన్‌ను మర్చిపోయిన వారు తిరిగి పొందే ప్రక్రియను ఈపీఎఫ్ఓ సులభతరం చేసింది. దీనికోసం సభ్యులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. గుర్తింపు లేదా చిరునామా రుజువు పత్రాన్ని అప్‌లోడ్ చేసి, మొబైల్‌కు వచ్చిన ఓటీపీని వెరిఫై చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, వారి యూఏఎన్ వివరాలు తెలుసుకోవచ్చు.

**డెత్ క్లెయిమ్‌ల సేవలో మార్పు లేదు**

యూఏఎన్‌కు సంబంధించిన కొన్ని సేవలు ఉమంగ్ యాప్‌కు మారినప్పటికీ, డెత్ క్లెయిమ్‌లను దాఖలు చేసే సదుపాయం మాత్రం పాత ఈపీఎఫ్ఓ పోర్టల్‌లోనే కొనసాగుతోంది. మరణించిన సభ్యుని నామినీలు లేదా లబ్ధిదారులు క్లెయిమ్ దాఖలు చేయడానికి ముందు కొన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్, రద్దు చేసిన చెక్కు లేదా పాస్‌బుక్ వంటి బ్యాంక్ ఖాతా రుజువు, సభ్యుని మరణ ధ్రువీకరణ పత్రం, అవసరమైతే లబ్ధిదారుని పుట్టిన తేదీ రుజువు వంటివి సమర్పించాల్సి ఉంటుంది. డాక్యుమెంట్లను పీఎఫ్ (పీడీఎఫ్) ఫార్మాట్‌లో, 2ఎంబీ పరిమితికి మించకుండా, ఫైల్ పేరులో స్పేస్‌లు లేకుండా అప్‌లోడ్ చేయాలని ఈపీఎఫ్ఓ స్పష్టం చేసింది. ఈ మార్పుల వల్ల ప్రస్తుతం ఉన్న యూఏఎన్‌లకు గానీ, పీఎఫ్ బ్యాలెన్స్‌లకు గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. కేవలం కొన్ని సేవలు పొందే వేదిక మాత్రమే మారింది. భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు లేకుండా సేవలు పొందాలంటే, పీఎఫ్ సభ్యులందరూ తమ ఆధార్ వివరాలు, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, కేవైసీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం చాలా ముఖ్యం.